మెరికా తెలుగు సంఘం, అమృత్‌కిరణ్ సంయుక్తంగా నిర్వహించిన కథలపోటీలో కన్సొలేషన్ బహుమతి పొందిన కథ

# స్థిత ప్రజ్ఞుడు

శ్రీమతి ఎన్. హరిప్రియ

హమ్మయ్య!!... తల్లి కరువైన తన ఆరుగురు బిడ్డల్నీ ఆశయం మేరకు విద్యాధికుల్నిచేసి, పిల్లల విష్యత్తుకి బంగారు సోపానాలు నిర్మించి భార్య ఋణం తీర్చుకో గలిగాడు.

ఐదుగురు కొడుకులూ అభివృద్ధిలోకి వచ్చారు. ఉన్న ఒక్క కూతురుకీ మంచి సంబంధం తేగలిగాడు.



ఇక తనకు అంతా నిశ్చింతే. మిగిలిన చరమ తమంతా ప్రశాంతతే.

వాళ్ళందర్నీ ఒడ్డెక్కించినందుకు ప్రతిఫలంగా తండ్రి ణం తీర్చుకోవటానికా అన్నట్లు తనను అందరూ ాను పోటీగా ఆప్యాయతాభిమానాల్తో ముంచెత్తు ్నరు.

కొమ్మలూ, రెమ్మలూ, పూలూ, పళ్ళుగా విస్తరిల్లిన వంశవృక్షం నీడన హాయిగా, ఆనందంగా గడిపేస్తు డు.

అంతకుమించి తనకింకేంకావాలి?! మరణించినా హరాజులా సాగనంపుతారు...

ఎంత అందమైన కమ్మని కల?!!!

పుణ్యమూర్తి పుట్టుక నుండీ నేటి వరకూ జరిగిన త విశేషాలన్నీ అయన ఆత్మజుడైన రఘురామయ్యకి ుసు.

తన చేయూతతో పిల్లలు ఒక్కొక్కమెట్టూ అధిరోహి ంటే ఉప్పొంగిపోతూ ఉన్నతోద్యోగ్యులై, వివాహితులై ,లు వచ్చి తలో ప్రాంతానికీ ఎగిరిపోతూ అదంతా ం.గొప్పేననీ, గర్వంతో విర్రవీగు తూంటే ఈషణ్మాత్రం పడకుండా వాళ్ళ ఆనందమే తన జీవితధ్యేయంగా ించి తనకంటూ ఏమీ మిగుల్చు కోకుండా వాళ్ళ ్నతికే బాసటగా నిలిచిన అతి సామాన్య కుటుంబీకుడు ్యమూర్తి.

తనెప్పుడైనా ప్రభుత్వ నినాదాల్ని పాటించకుండా ్కవ సంతానాన్నికనేశావ్ పుణ్యమూర్తీ" పరిహసిస్తే...

"లేదు బాబాయ్! మనిషి ఎదురు పడగానే నీకు లెంతమందీ?' అని అడుగుతారే తప్ప ఎవరైనా 'నీకెంత ఉందీ? ఎంత సంపాదించావ్?' అని అడగరు. ాగే చనిపోతే మోసుకెళ్ళేందుకు నలుగురూ, తలకొరివి ందుకు ఒక్కడుంటే ఆ తండ్రి జీవితం ఎంత ధన్యం! ఫలితంగా చివరికి మిగిలింది.

పుణ్యమూర్తి ఒంటరి బ్రతుకూ,

కన్నతల్లిలా కడుపులో దాచుకున్న పెంకుటిల్లూ,

నెలా సగం కడుపునింపే పెన్షన్ డబ్బులూ.

ఇలాంటి వారికి ఏ డాక్టర్లూ ప్రత్యేకించి డైటింగ్ సిస్టం చెప్పనక్కర్లేదు.

కడుపులో కనిపించకుండా చెలరేగే ఆకలిని ఎలాగైనా అణచగలడు. కాని... శరీరాన్ని దాచుకోటానికి నాలుగు మూరల గుడ్డ ఎంతైనా అవసరం.

ఆరోగ్యం బాగుండలేకపోతే ఆస్పత్రిలో కూడా ఈ రోజుల్లో మందులు ఉచితంగా సరఫరా చెయ్యటం లేదు.

మందుల విషయం ప్రస్తావిస్తూ ఏ కొడుక్కి ఉత్తరం రాసినా వాళ్ళ ఇబ్బందులు తెలుపుతూ మళ్ళీ అడక్కుండా తిరుగులేని సమాధానాలు వచ్చేవి.

"పుణ్యమూర్తీ! వెళ్ళివాళ్ళ పంచనే పడి ఉంటే లోకంకోసమైనా వెరచి చచ్చినట్లు చూస్తారు. వెంటనే బయలుదేరు"

రఘురామయ్య ఇచ్చిన సలహా నచ్చి దూరదేశాలలో ఉన్న పెద్దకొడుకు దగ్గరికి వెళ్ళలేక రెండో కొడుకు దగ్గరికి వెళ్ళాడు.

తన రాక చుట్టంచూపుగా భావించి పదిరోజులుఅతిథి మర్యాదలకి లోటులేకుండా చేశారు.

పదకొండో రోజు కొడుకు వినయంగా దగ్గరకు వచ్చి...

"నీ కోడలికి ఒంట్లో బావుండలేదు నాన్నా. పుట్టింటికి వెళ్తానంటోంది.క్షణం తీరికలేని నా వ్యాపకాలతో మీకు సమయానికి అన్నీ సమకూర్చలేకపోతానేమోనని బాధగా ఉంది." అంటూ నసిగాడు.

"బాబూ! నేను వచ్చింది మర్యాదలకోసం కాదురా. మీకు రెక్కలు తెప్పించటంకోసం. నారెక్కలు ముక్కలు చేసుకున్నాను. ఇప్పుడు నా రెక్కల్లో శక్తిలేదు. మీ నీడలో సేదతీరుతూ ఈ జీవితచరమాంకాన్ని ముగించుకుందామని వచ్చాన్రా."

మనసులోనుండి తన్నుకు వస్తోన్న బాధని అదిమిపెట్టి పైకి...

"నువ్వు చెప్పింది నిజమే బాబూ! మాధురి ఇంట్లోలేకపోతే నన్నెవరు చూస్తారు? తమ్ముడి దగ్గరికి వెళతాను." అంటూ ప్రయాణమయ్యారు.

తను వాకిట్లోకి వెళ్తూనే కోడలు ఉత్సాహంగా ఎదురొచ్చి

"రండి మామయ్యగారూ" అంటూ ఆప్యాయంగా ఇంట్లోకి తీసికెళ్ళింది.

కోడలి అభిమానానికి పొంగిపోయి కొండంత ఆశను గుండెంతా నింపుకున్నారు.

"ఈరోజుల్లో పని వాళ్ళకి డిమాండ్ బాగా పెరిగి పోయింది. మామయ్యగారూ! జీతాలు నెలనెలా ఎక్కడ పెంచుతాం? ఈ నెలనుండీ నౌకర్లే లేరు. అల్లాడిపోతున్నాననుకోండి. మీ అబ్బాయిగారికేమో క్షణం తీరదాయె. పిల్లలేమో పసివాళ్ళు. ఆపదలోదేవుళ్ళా వచ్చారు."

మంచినీళ్ళు చేతికిస్తూ చావుకబురు చల్లగా చెప్పింది.

నిలువునా నీరుగారిపోయాడు పుణ్యమూర్తి!

అవసరంకోసం అలమటించి పోతున్నవారికి శత్రువు ఎదురైనా అభిమానం పుట్టుకొస్తుందేమో.

అంటే రేపట్నుండీ తను... ఇంటి నౌకరులా...

"అబ్బే! నేను ఇక్కడే ఉండిపోవటానికి రాలేదమ్మా పిల్లలందర్నీ ఓసారి చూచిపోదామని బయలుదేరాను. వస్తానమ్మా.' అని బయలుదేరారు.

నాలుగో కొడుకింట్లో ఎలాంటి ఆదరణ లభిస్తుందో నన్న సంశయంతోనే ఇంటిముందుకు వెళ్ళాడు. తలుపుకి తాళం కప్ప వెళాడుతోంది.

"మీరు ధర్మతేజ నాన్నగారేనా?" అంటూ పక్కింటినుండి పదిహేనేళ్ళ కుర్రాడొచ్చి అడిగాడు.

"ఔను బాబూ!"

"అంకుల్ - ఆంటీ ఊరెళ్ళారండీ. మీరొస్తే నెల రోజుల్దాకా రామని చెప్పమన్నారు."

అంటే... తను వస్తున్నాన్న మెసేజ్ ముందే అందిందన్న మాట!

అందుకే అసలు ఇంట్లోనే లేకుండా వెళ్ళారు.

నెపం తనమీద ఉంచుకోకుండా ఉండటానికి చివరి కొడుకు దగ్గరికి ఈడ్చుకుంటూ వెళ్ళారు.

తనకోసమే నన్నట్లు కొడుకు హాల్లో కూర్చుని ఎదురు చూస్తున్నాడు.

"రండి నాన్నా! నేనే మీకు లెటర్ రాద్దామనుకుంటున్నాను. డబ్బుకి చాలా ఇబ్బంది పడుతున్నాం. మీరేదైనా కాస్త సర్దుతారేమోననీ... ఈ వయసులో మీరిలా తిరిగేకంటే కొన్నాళ్ళు పెద్దన్నయ్య దగ్గరికి వెళ్ళకూడదూ? స్థలమార్పు ఉంటుంది. విదేశాలు చూసినట్లూ ఉంటుంది."

తను మాట్లాడే అవకాశం లేకుండా అన్నీ తనే చెప్పేశాడు.

"హు స్వదేశంలోనే స్థల మార్పుకు నోచుకోలేదు. ఇక విదేశాలకి పోవటానికి నాకు ప్రాప్తం ఎక్కడిది బాబూ?" మనసు మూగగా రోదించింది.

నిరాశా నిస్పృహలతో ఆ ఒక్క కొరతా తీర్చు కోవాలన్నట్లు కూతురి ఇంటికి వెళ్ళారు.

అల్లుడు తనను మర్యాద కన్నట్లు ఒక చిరునవ్వు నవ్వి లోపలికి వెళ్ళి భార్యతో...

"ఏమిటి... మీనాన్న వెతుక్కుంటూ వచ్చాడు? చూడాలనిపిస్తే మనల్నే అక్కడికి పిలిపించుకోవచ్చుగా? కొంపతీసి మన దగ్గరే తిష్టవెయ్యటానిక్కాదుకదా?" అన్నాడు.

"ఇక్కడ తిష్టవేస్తే నేనూరుకుంటానేమిటి? రేపు ఉన్నదంతా కాజేసేది కొడుకులా మనమా? ఒకపూట మర్యాదచేసి పంపితే పోతుంది. ఇంతలో మనం బైటపడి చెడ్డపేరు తెచ్చుకోవటం దేనికి?" భర్తను సమాధాన పరుస్తోంది.


పసితనమంతా తనచేతి గోరుముద్దలు తిని...

తన గుండెలమీద నడయాడి...

తన అరచేతుల్లో కంటిపాపలా పెరిగి...

తనకు కావలసిన అవసరాలన్నీ అడక్కుండానే తీర్చుకున్న తన ముద్దుల కూతురు మనసులోనుండి పొర్లుకొచ్చిన మాటలు!

మనిషి ఎదుట నుండి వేసే బాణాలకంటే వెనకనుండి




డి.శ్రీధర్,డి.కొండాపురం,రాయదుర్గం(పోస్ట్), అనంతపురం(జిల్లా)

వేసే బాణాలు చాలా పదునైననవని నిరూపించింది.

ఒకే జాతికి చెందిన మనుషుల్లో ఎన్ని రకాల మనస్తత్వాల్ని పొదిగాడా భగవంతుడు!

వాళ్ళు మన ఇంటికి వచ్చినప్పుడు చూపిన వినయ విధేయతలు, ఆత్మీయతాభిమానాలు మనం వాళ్ళ ఇళ్ళకు వెళ్ళినప్పుడు చూపించరు.

వ్యంగ్య ధోరణి, వెటకారపు విసుర్లూ సంకుచిత మనస్తత్వం, అంతరాంతరాళాల్లో రేగుతున్న కసీ... ఏదో ఒకరకంగా బైటపడేస్తారు! పొమ్మనలేక పొగపెట్టి నట్లుంటాయా మాటలు...

తనకోసమే ఏదో హడావుడి పడిపోతున్నట్లు భోజనానికి ఏర్పాట్లు చెయ్యబోతున్న కూతుర్ని "అమ్మా కాత్యాయనీ! నేను భోజనానికి ఉండను. మీ అమ్మ బ్రతికి ఉన్న రోజుల్లోలా ఏదిబడితే అది తిని అరాయించుకునే శక్తి ఇప్పుడు లేదమ్మా! ఇప్పుడీ శరీరానికి ఏదీ వంటబట్టడం లేదు. ఎందుకో మిమ్మల్నందర్నీ చూడాలనిపించి మనసొకటే తహతహ లాడుతూంటే ఇలా వచ్చాను. వస్తానమ్మా." అంటూ వెనక్కి తిరిగారు.

"ఈ పూటకి ఉండండి నాన్నా." పొడిపొడిగా అంది కాత్యాయని.

"లేదమ్మా. నాకు నాయింట్లో తప్పితే మరెక్కడా కన్ను మూతపడదు." అంటూ ఆగకుండా వెళ్ళాడు...

భూమి గుండ్రంగా ఉన్నట్లు పుణ్యమూర్తి తన రక్తం పంచుకుపుట్టిన బిడ్డలందరి ఇళ్ళకూ తిరిగి... తిరిగి బయలు దేరిన చోటుకే చేరి భార్యఫోటోను గుండెలకదుముకుని తనివితీరా ఏడ్చారు.

అసలు భార్యాభర్తల్లో ఒకరినొకరికి ఆసరా కావలసింది ఈ వయసులోనేమో!... జరిగిందంతా రఘురామయ్యకి చెప్పాడు.

"నీలో ఇంత నిబ్బరం ఎలా వచ్చింది పుణ్యమూర్తీ?!' ' అన్నారు.

"హం! అనుభవసారం బాబాయ్. అనుభవాన్ని మించిన పాఠాలు జీవితంలో మరేముంటాయ్?"

"నిన్ను చూస్తూంటే చాలా ఆశ్చర్యంగా ఉంది. నువ్వు నిన్నా, మొన్నటి పుణ్యమూర్తివి కాదు:"

"శిశిరం, హేమంతాన్ని కోరుకునే మనిషి గ్రీష్మాన్ని తట్టుకోటానికి కూడా సిద్ధపడాలి బాబాయ్.

సుఖాన్నీ సంతోషాన్ని ఆశించే మనిషి కష్టాల్ని చవిచూట్టాని క్కూడా సంసిద్ధుడు కావాలి.

ఇదీ ఒకందుకు మంచిదేలే బాబాయ్.

అందరి ఇళ్ళకీ వెళ్ళటం వల్ల అంధరి ంతరంగాలూ బైటపడి ఎవరు ఏమిటి అనేది అర్ధమైంది.

గీతాచార్యుడు చెప్పినట్లు మనిషికి సుఖ మరణం ప్రాప్తించాలంటే భవబంధాలన్నీ తెంచుకోగలగాలని తెగాలంటే 'మనవాళ్ళు' అనుకున్న అందరి అంతరంగాలూ అర్థం కావాలి.

అలా అర్థం కావాలంటే వాళ్ళ మనసుల్లోకి మనం చొచ్చుకు పోవాలి.

అప్పుడే... అప్పుడే బాబాయ్ మనుషుల మనస్తత్వాలు పూర్తిగా అర్థమయ్యేది.

మనకెవరూ లేరు. ఏదీ లేదు అనుకుంటే మనిషి తృప్తిగా పోగలుగుతాడు.... ఇప్పుడు నా మనసెంతో హాయిగా తృప్తిగా ఉంది బాబాయ్" ఈ ప్రపంచాన్నే త్యజించిన యోగి పుంగవుని లా చెప్పాడు.

"పుణ్యమూర్తీ! నీ బాధ నా కర్థమైందయ్యా.

పడిన వాడెప్పుడూ చెడినవాడు కాదు. నీ ధర్మం ప్రకారం వాళ్ళ బాధ్యత గుర్తు చెయ్యటం తప్పుకాదు.

చివరిగా పెద్దాడిని కూడా ప్రయత్నించు. ఎందుకంటే 'అందరూ కాదంటే నేను కాదన్నానా?' అని వాడు నిలదీసిన రోజున నువ్వు సమాధానం చెప్పల్లవు.

అడక్కుండా నింద మీద వేయించుకునే కంటే అడిగి లేదనిపించుకోవటంలో గొప్పదనం ఉంది. వాడి అభిప్రాయం ఎలా ఉందో" అంటూ ఉత్తరం రాయించారు.

నెల తిరక్కుండానే "నాన్నా! నీ అభీష్టం నెరవేర్చలేక పోతున్నందుకు క్షంతవ్యుణ్ణి. దూరపు కొండలు నునుపు అన్నట్లు ఇక్కడ మీరనుకున్నన్ని సౌకర్యాలేం లేవు. త్వరలో నేనే ఇండియా వచ్చి సెటిలౌదామనుకుంటున్నాను." అంటూ సమాధానం వచ్చింది.

ఇది వాస్తవం.

చెర్నకోలతో వెన్ను చరిచే వాస్తవం!!!

ఆ క్షణం నుండీ ఆరోగ్యం విషయం కూడా ఏమాత్రం పట్టించుకోకుండా అకాలవార్ధక్యాన్ని మీదికి తెచ్చుకుని...

★ ★ ★

ఆ ఇంటినిండా జనం ఉన్నా మౌనం రాజ్య మేలుతూంది. ప్రతి ఒక్కరూ మౌనాన్ని పాటిస్తూనే శబ్దం కాకుండా ఒకరినొకరు సంప్రదించుకుంటూ పనులు పురమాయించుకుంటున్నారు.

ఎవరి కోసమో ఎదురు చూస్తున్నట్లు మధ్య మధ్యలో వాచీలు చూచుకుంటున్నారు. వీటన్నింటికీ అతీతంగా ఆరుపదులు దాటిన పుణ్యమూర్తిగారు ఘనందాగా, నిశ్చలంగా, నిశ్శబ్దంగా వరండాలో కూర్చున్నారు.

అంతలో... ఒక కొడుకు భార్యాబిడ్డలతో లేటెస్ట్ మోడల్ కారులో దిగి "నాన్నా..." అంటూ ఒక్క అంగలో దూకి తండ్రికాళ్ళు చుట్టి బావురుమన్నాడు. కోడలు వాకిట్లోనే నుంచుని నలుగురూ చూసేలా చీదేస్తూ కొంగుతో మాటి మాటికీ కళ్ళద్దుకుంటోంది.

కొద్దిసేపట్లో మరో కొడుకు తనకుటుంబంతో మరో కారులో దిగి పరుగులాంటి నడకతో తండ్రిని చేరి, రెండు చేతుల్తో ముఖాన్ని చుట్టి బావురు మన్నాడు. అతని భార్య తోటికోడలికేమీ తీసిపోనట్లు ఆమె పక్కనే నుంచుని వెక్కి వెక్కి ఏడుస్తోంది.

మరి కాసేపట్లో మరో కొడుకు ఆఘమేఘాలమీద ఇంకో కారులో దిగి తండ్రి దగ్గరకు దూసుకువచ్చి నోరుమాటే రానట్లు తనలో తనే కుమిలిపోతున్నాడు. అతని భార్యకూడా తోటి కోడళ్ళ దగ్గరే ఆగి వారి దు:ఖంలో పాలుపంచుకుంటూంది.

ఇంకొద్ది సేపట్లో మరో కొడుకు తన ఫ్యామిలీతో దిగి వస్తూనే భోరుమన్నాడు...

ఆ తరువాత కూతురు భర్తతో వచ్చి కన్నవారి మీద




కె.రవిప్రసాద్, చెల్పూర్ (టి.కె.పల్లి పోస్ట్),హుజూరాబాద్ (మండలం) ,కరీంనగర్ (జిల్లా):505 122

ఆడపిల్ల కున్నన్ని ప్రేమాభిమానాలు, ఆత్మీయత మగపిల్లల కుండవు అని లోకులు చెప్పుకునేంత గొప్పగా తండ్రిని చుట్టుకుని హృదయవిదారకంగా రోదిస్తోంది.

చివరగా విదేశాల్లో మిలియనీర్‌గా పేరు తెచ్చుకున్న పెద్దకొడుకు అందరికంటే చివరగా ఆలస్యంగా వచ్చినందుకు చింతిస్తూ తండ్రి సమక్షానికి మెరుపువేగంతో దూకి వెక్కుతున్నాడు.

ఐదుగురు కోడళ్ళూ ఒకచోటచేరి మామగారి మరణానికి కారణాలు వెతుక్కుంటున్నారు.

విషయం అర్థం చేసుకోలేని అందరి పిల్లలూ ఓ పక్క ఒదిగి నిలబడి అమాయకంగా చూస్తున్నారు.

అల్లుడు తనకి రావలసిన కట్నకానుకలు ఎంత ఆలస్యంగా ఇచ్చినా ఆయన్ని బాధపెట్టకుండా ఎలా గౌరవించిందీ వల్లెవేస్తున్నాడు...

తమ తమ దు:ఖ భారాలు తీరగానే కళ్ళు తుడుచుకుంటూ భార్యలనీ, బిడ్డలనీ దగ్గరకు రమ్మని సైగలు చేశారు కొడుకులు.

అందరికీ తనేమీ తీసిపోకూడదన్నట్లు అల్లుడు కూడా వాళ్ళతో పాటే ముందుకు వచ్చి భార్య పక్కన చేరి తమతమ వంతు విచారాన్ని వ్యక్తం చేసు కుంటున్నారు.

ఎవరికి వాళ్ళే తాము కేవలం పుణ్యమూర్తిగారి కోసమే దు:ఖిస్తున్నట్లూ, పదిమందిలో తమకే గుర్తింపు రావాలన్నట్లూ, అందరి సానుభూతి తమకే దక్కాలన్నట్లూ తాపత్రయపడుతున్నారు.

అందరికీ ఎలా కనిపించినా రఘురామయ్య గారికి మాత్రం వాళ్ళ దు:ఖాల్లో అంతా కృత్రిమత్వమే గానీ సహజత్వం మచ్చుకైనా తోచలేదు...

ఎత్తుబడి కార్యక్రమానికి నాందిగా అందరూ రఘురామయ్యగారి చుట్టూ చేరారు.

తండ్రి ఆత్మీయుడిగా ఆయన సలహా పొందటానికో లేక తమ కుటుంబానికి పెద్దదిక్కుగా, కురువృద్ధుడిగా ఆయన్ని గౌరవించాటానికో! పుణ్యమూర్తి శవయాత్ర మొదలై ఆయన కర్మకాండలు పూర్తయ్యే వరకూ ఖర్చుకి ఏమాత్రం వెనుకాడకుండా ఎవరిస్థాయికి తగ్గట్లు వాళ్ళు డబ్బు వెదజల్లి పుణ్యమూర్తి భౌతికకాయాన్ని భారీ సన్నాహాలతో పెళ్ళి కొడుకులా అలంకరించి...

పుష్పక విమానంలా తయారించిన పూలపల్లకీ లాంటి శవవాహనం మీద ఊరంతా బ్రహ్మాండంగా ఊరేగించి..

కళ్యాణమంటపానికి నడిపించినట్లు స్మశాన వాటికకు చేర్చి ఆవునెయ్యి, గంధపు చెక్కలతోనే దహన సంస్కారాలు జరిపి, ఊళ్ళూళ్ళూ గొప్పగా చెప్పు కునేలా సంతర్పణలు సమారాధనలు చేసి, విరివిగా వివిధరకాల దానాలిచ్చి...

ఆయనేగనక బ్రతికిఉంటే చూచి సహించలేనంత హంగామా ఆర్భాటాల్తో అందరి చేతా "సెహభాష్" అనిపించు కోవాలనే తపన ప్రతి ఒక్కరి మాటల్లోనూ ద్యోతకమైంది.

"ఇప్పుడు వాళ్ళు చూపిస్తున్న ప్రేమలో వెయ్యోవంతు ఆయన బ్రతికి ఉన్నప్పుడు ఏ ఒక్కరు చూపగలిగినా మృత్యువు తనంతటతనే ఆయన సమీపానికి వచ్చినా తరిమికొట్టేవాడు.

ఇప్పుడు వాళ్ళంతా కలసి ఖర్చుపెట్టాలనుకుంటున్న దాంట్లో నూరోవంతు ఆయనకోసం వినియోగించినా మిగతాజీవితమంతా నిశ్చింతగా దర్జాగాగడిచిపోయేది."

వాళ్ళు చెప్పిందంతా చివరిదాకా మౌనంగా శ్రద్ధగావిని మనసులో అనుకున్నాడు రఘురామయ్య.

"అన్నట్టు మర్చేపోయాను. మీరంతా ఒక చోట చేరినప్పుడు ఇవ్వమన్నార్రా" అంటూ సీల్డ్ కవరొకటి తెచ్చిఇచ్చారు రఘురామయ్య.

అందులో ఏముందో ఆయనక్కూడా తెలీదు.

దాన్ని ఓపెన్ చేసి చదివిన అందరి ముఖాలూ నల్లబడి పోయాయి

తర్వాత లెటర్ని రఘురామయ్య చేతిలో పెట్టారు.

అందులో... పుణ్యమూర్తి మరణానంతరం తన సంతానంలో ఏ ఒక్కరికీ తన శవాన్ని తాకే హక్కే ఇవ్వలేదు.

ఎవరి స్వార్జితమూ ఒక్క రూపాయికూడా తనకోసం ఖర్చుపెట్టటానికి అనుమతినివ్వలేదు.

అయన కోరిక ప్రకారం... రఘురామయ్య అన్నిటికీ పూనుకుని స్నానంతో శవాన్ని శుద్ధిచేసి భుజాన వేసుకుని.. ఒంటరిగా... స్మశానం వైపు సాగారు.

ఇప్పుడు... పుణ్యమూర్తి... బాదలకీ, బంధాలకీ, దు:ఖానికీ అతీతుడు.

ఇప్పుడాయన్ని ఏ రోదనలూ, ఏ ప్రేమలూ, ఏ అనుబంధాలూ కదిలించలేవు.

ఆయన గుండె ఇప్పుడు దేనికీ చెదరదు. ఏ కోరికగానీ, బాధగానీ, భయంగానీ ఆయన మనసును తాకవు.

పుణ్యమూర్తి... ఇప్పుడు... స్థితప్రజ్ఞుడు!!!

పవిత్రమైన అగ్నిలో పునీతుడు కావటానికి హుందాగా, గంభీరంగా సాగిపోతున్నాడు. ఇది.... నిజంగా...నిజం!


శ్రీమతి ఎన్. హరిప్రియ
శ్రీరామారైస్ మిల్
స్టువార్ట్‌పురం, బాపట్ల తాలూకా,
గుంటూరుజిల్లా - 522 317.



స్మశానం

రోగి: స్మశానం ప్రక్కనే ఆసుపత్రి ఎందుకు కట్టాంచారు?
డాక్టర్: అబ్బే నా ఆసుపత్రి కట్టించాకే అది తయారయింది.

-ఎస్. సూరిబాబు,
సంతచెరువు, గణపతి విలాస్ సెంటర్,
మందపాటి వారివీధి, కాకినాడ.




బి. సుధాకర్, బి. 39జ15, లాబ్ క్వార్టర్స్, కంచన్‌బాగ్, హైదరాబాద్.